

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# 2,845 మందికి 2బిహెచ్‌కె ఇళ్లు

**పేదల సొంతింటి కలనెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం**
**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపేదవాడికి సొంత ఇంటి కల సాకారం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంకాల్‌లో ఫేస్ 1, 2లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను 2,845 మంది లబ్ధిదారులకు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో 2 బీహెచ్‌కే ఇళ్ల వ్యవహారం కోర్టులో ఉండడం వల్ల ఈ పథకం నిలిచిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం ద్వారా కోర్టులో కేసు పరిష్కారం అవడంతో డబుల్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించగలుగుతున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పేదలందరికీ సొంత ఇంటిని నిర్మించడానికి తాము శాయశక్తుల కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డైరెక్టర్ నాయక్, కుందుకూర్ డివిజన్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


ఇళ్ల కేటాయింపు పత్రాలు అందజేస్తున్న శ్రీధర్

# కార్తీక కాంతులు

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సర్వత్రా పౌర్ణమి వేడుకలు**
**తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు**
**శివాలయాల్లో పెద్ద ఎత్తున అభిషేకాలు**
**వైష్ణవాలయాల్లో సత్యనారాయణ వ్రతాలు**

కార్తిక పౌర్ణమి సందర్భంగా రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో శివకేశవుల నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున కార్తిక దీపాలు వెలిగించారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కార్తిక పౌర్ణమి రోజున శివాలయాల్లో దీపం వెలిగించడం వల్ల పుణ్యం వస్తుందని భక్తులకు ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు వెళ్లి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా మహిళలు ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలను వెలిగించి, 365 వత్తులతో కూడిన దీపాలను సమర్పించారు. సుప్రసిద్ధ శైవ క్షేత్రం కీసరగుట్టలో యాత్రికుల సందడి నెలకొంది. శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భారీగా తరలివచ్చారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. దర్శన అనంతరం భక్తులు ఆలయానికి ఎదురుగా ఉన్న శివ లింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ పరిసరాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. సత్యనారాయణ స్వామి వత్రాలు నిర్వహించారు. వివరాలు 4లో


తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో జ్వాలాతోరణం


లక్ష్మాపూర్ శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు


దీపోత్సవంలో పరిగి న్యాయమూర్తి శిల్ప




తాండూరులో వివిధ ఆకృతుల్లో దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు


ఘట్‌కేసర్‌లో ఆకాశ దీపాన్ని దర్శించుకుంటున్న దృశ్యం


దుద్యాల మండలంలో..




# ఉల్లంఘన మినహాయింపేనా?

**ఓవర్ లోడ్ నిబంధన ఆర్‌టిసికి వర్తించదా?**

ప్రైవేట్ వాహనాలకు, ఆర్‌టిసికి తేడా కనిపించడంలేదు. సంస్థ ఆదాయం పెంచి టార్గెట్లు రీచ్ కావడం కోసం జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కొందరు ఆర్టీసీ అధికారులు. యాక్యుపెన్సీ రేషియో పెంచుకోవాలనే తాపత్రాయంతో కొన్ని రూట్లలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించేస్తున్నారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం వద్దు.. ఆర్‌టిసి ప్రయాణం ముద్దు అంటూ తాటికాయంత అక్షరాలతో బస్సులో కొటేషన్లు రాయించే అధికారులు.. తాము అదే తప్పు చేస్తున్నామనే విషయం లైట్‌గా తీసుకుంటున్నారు. ఓవర్ లోడ్ కారణంగానే ప్రైవేట్ వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయంటూ లెక్చర్లు ఇచ్చే ఆర్టీసీ అధికారులు తీరా అదే తప్పు చేస్తున్నారు.

**ఆదాయం పెంచి టార్గెట్లు రీచ్ కావడమే లక్ష్యమా..**
**ఆక్యుపెన్సీ రేషియో పెంచుకోవాలనే తాపత్రాయం ఎంతకాలం?**
**ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం వద్దు.. ఆర్‌టిసి ప్రయాణం ముద్దు స్లోగన్ ఉత్తిదేనా?**
**ప్రజల ప్రాణాలకు భద్రత డొల్లేనా?**
**ఆర్‌టిసి బస్సులపై రవాణాశాఖ చర్యలు ఉండవా?**
**నిబంధనలు ఉల్లంఘిస్తున్నా దిద్దుబాటు చర్యలు ఏవి?**
**గత ఐదేళ్లలో 107 ఆర్‌టిసి బస్సు ప్రమాదాలు**
**చేవెళ్ల ఘటనతో ఆర్‌టిసి తీరుపై సర్వత్రా చర్చ**

**(ప్రభాతవార్త-వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**
చేవెళ్ల బస్సు ఘోర ప్రమాద ఉదంతం నేపథ్యంలో ప్రజల్లో రోడ్డు రవాణా అంటే కూడా అభద్రతా భావం చోటుచేసుకుంటోంది. ఎక్కడ చూసినా ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్‌తో రయ్ రయ్ మంటూ దూసుకుపోతున్న వాహనాలు మృత్యు శకటాలుగా మారుతుండటంతో జనం హడలెత్తిపోతున్నారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ చిరునామాగా ఉండే రోజులు పోయాయని పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఒకప్పుడు ఆర్టీసీ వ్యవస్థపై ప్రజల్లో ఎంతో నమ్మకం ఉండేది. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాల పోటీని తట్టుకోవటానికి, శాఖాపరంగా ఇచ్చే అవార్డులు, రివార్డుల కోసం కక్కుర్తిపడి డిపో మేనేజర్లు డ్రైవర్లపై వత్తిడి పెంచి టార్గెట్‌లు విధిస్తుండటంతో బస్సు సామర్థ్యానికి మించి జనాన్ని ఎక్కించుకుంటున్నారు. ఇదే పలు సందర్భాలలో ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. తెలుగు రాష్ట్రాలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకంతో బస్సులన్ని కిక్కిరిసిపోతున్నాయి. పెద్దఎత్తున ప్రయాణికులు బస్సులోకి ఎక్కటంతో ఆర్టీసీ సిబ్బందికి కొత్త చిక్కులొచ్చిపడుతున్నాయి. రాజధాని హైదరాబాద్ పరిధిలో గత ఐదేళ్లలో 107 బస్సు ప్రమాదాలు జరిగాయి. డ్రైవర్ల నిరక్ష ్యం, ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకపోవడం వల్లే అధిక ప్రమాదాలు జరిగాయని పోలీసులు స్పష్టం చేశారు. గతేడాది ఆర్టీసీ బస్సులపై 5,800 ట్రాఫిక్ చలానాలు కూడా విధించారు. గతంలో పలు చోట్ల జరిగిన సంఘటనలు పరిశీలిస్తే.. అటు అధికారుల ఒత్తిడి.. ఇటు సిబ్బంది అజాగ్రత్త.. ప్రయాణికుల తొందరపాటుతనం వంటి అంశాలు భారీ నష్టాన్ని కలిగించాయనేది స్పష్టమవుతోంది.

**గత సాక్ష్యాలు ఇవిగో..**

• గతంలో సిరిసిల్ల బస్సు వరంగల్ వెళ్తుండగా హుజూరాబాద్ బస్టాండ్‌లో 130 మంది ప్రయాణికులు ఎక్కారు. డ్రైవర్ చెప్పినా బస్సు దిగలేదు. ఓవర్ లోడ్‌తోనే బస్సును బస్టాండ్ నుంచి బయటకు తీసుకొచ్చి నడిరోడ్డుపైనే నిలిపారు. వెనుక వచ్చే బస్సులో ఎక్కాలని సూచించినా కొందరు మహిళలు వాగ్వాదానికి దిగారు. మహిళల మాటలకు తాళలేక డ్రైవర్ బస్సు దిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని వెళ్లేందుకు యత్నించారు. బస్సులో ఉన్న పురుష ప్రయాణికులు డ్రైవర్‌ను సముదాయించడంతో సుమారు 60 మంది ప్రయాణికులు బస్సు దిగారు. డ్రైవర్ 70 మంది ప్రయాణికులతో బస్సు భూపాలపల్లికి వెళ్లిపోయారు.

• కరీంనగర్ జిల్లాలో ఓ ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. దాంతో లాగలేకలాగలేక లాగాడు ఆ బస్సు డ్రైవర్.. కానీ ఆ బస్సు మొండికేయడంతో నావల్ల కాదని చేతులెత్తేసాడు. బస్‌లో 55 మంది కెపాసిటీకి గాను 110 మంది ఎక్కారు. ఓవర్ లోడ్ అయిందని.. ఎంత చెప్పినా ప్రయాణికులు బస్సు దిగకపోవడంతో చేసేదేమిలేక అలానే బయటకు పోనిచ్చాడు డ్రైవర్. బస్సు రన్నింగ్‌లో, సైడ్ వ్యూ మిర్రర్ కనబడట్లేదు. దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని కొంతమంది ప్రయాణీకులు దిగాలని డ్రైవర్ కోరారు. అతని మాటల్ని ఎవరూ పట్టించుకోలేదు. ఎంత రిక్వెస్ట్ చేసినా వినకపోడంతో డ్రైవర్ వరంగల్ రోడ్‌పై బస్సును నిలిపివేశాడు. కాసేపటి తర్వాత ఎట్టకేలకు ప్రయాణికులు సహకరించడంతో బస్సు ముందుకు కదిలింది.

•విశాఖ పట్టణంలోరోడ్డుపై ప్రయాణిస్తున్న బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. ఒక్కసారిగా బస్సులోంచి మంటలు చెలరేగడంతో ప్రయాణికులు పరుగులు తీశారు. ప్రయాణికులు బస్సు దిగి చూస్తుండగానే నడి రోడ్డుపై ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా దగ్ధమైంది. సాధారణంగా బస్సులో 60 మంద ప్రయాణించాల్సి ఉండగా, 130 మంది ప్రయాణికులతో వెళ్తోంది. దీంతో ఓవర్ లోడ్ అయిన బస్సులో 130 మందిని లాగలేక మంటలు చెలరేగినట్లుగా తేలింది.

• 2018, సెప్టెంబరులో కొండగట్టు దగ్గర జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదాన్ని ఇంకా ఎవరూ మరచిపోలేదు. ఆర్టీసీ అధికారుల నిరక్ష ్యం కారణంగా ఆ ప్రమాదంలో 65 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ లోడ్ కారణంగానే కొండగట్టు ప్రమాదం జరిగినట్లు అప్పట్లో ప్రభుత్వం కూడా గుర్తించింది. ఇలాంటి విషయాల్లో జనాల్లో కూడా అవగాహన పెరగాల్సిన అవసరముంది. ఓవర్ లోడ్‌తో వెళ్లే బస్సులను తాము అడ్డుకోవాల్సింది పోయి అలాంటి బస్సుల్లో ఇలా పరిమితికి మించి ఎక్కడం మాత్రం సరికాదనే వాదనలు వినిపిస్తున్నాయి.

**ఆర్టీసీకి వర్తించని ఎంవీ యాక్టు!**
ప్రమాదాలకు రోడ్ల, దుస్థితి, అధిక బరువు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. రోడ్ల దుస్థితి మాట పక్కన బెడితే అధిక బరువును అరికట్టడంలో రవాణాశాఖ చూపుతున్న నిర్లక్ష్యం మనుషుల ప్రాణాలకు శాపంలా మారుతోంది. అధిక బరువు రవాణా చేయడం మోటారు వాహన చట్టానికి విరుద్ధం. ఇది ఒక్క ప్రైవేటు వాహనాలకే కాదు.. ఆర్టీసీ బస్సులకూ వర్తిస్తుంది. కానీ సంఘటనలు జరిగినపుడు ప్రైవేట్ వాహనాలపై చర్యలు తీసుకునే అధికారులు ప్రభుత్వ రంగ సంస్థలపై పట్టించుకోవడం లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆర్టీసీ బస్సులపై చర్యలు తీసుకునేందుకు వెనకంజ వేస్తున్నారు. చట్టాన్ని మిగతా 2లో

**బాధిత కుటుంబాలకు**
# పెద్దన్నగా ఉంటా

**చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో మృతుల పిల్లలకు విద్య, ఉపాధికి నాది భాద్యత**
**ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి భరోసా**
**బాధితుల కుటుంబాలకు పరామర్శ**
**ఇందిరమ్మ ఇల్లు పత్రాలు, రూ.7లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం అందజేత**


హాజీపూర్‌లో బాధిత కుటుంబాల పిల్లలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**యాలాల నవంబరు 5, ప్రభాతవార్త :** చేవెళ్ల బస్సు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి పరామర్శించారు. బుధవారం ఎమ్మెల్యే యాలాల మండలంలోని హాజీపూర్, లక్ష్మీనారాయణపూర్, పేర్కంపల్లి గ్రామాలను సందర్శించి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ముందుగా హాజీపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెలే బస్సు ప్రమాదంలో మృతి చెందిన కురుగుంట బందెప్ప, లక్ష్మీ దంపతుల కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. ప్రభుత్వం ప్రకటించిన ఒక్కొక్కరికీ రూ.7లక్షల చొప్పున మృతి చెందిన దంపతుల పిల్లలకు రూ.14 లక్షల చెక్కులను అందజేశారు.అంతేకాకుండా తల్లి దండ్రులను కోల్పోయి అనాదలుగా మారిన ఆ పిల్లల చదువు భాద్యతను తానే తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దాంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చే భాద్యత తనదేనని ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇచ్చారు.ప్రభుత్వం అందించిన రూ.14లక్షలను పిల్లల పేర్లపై బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసేలా సబ్‌కలెక్టర్ చూసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీనారాయణపూర్ గ్రామాన్ని సందర్శించి ప్రమాదంలో మృతిచెందిన గుర్రాల అఖిలరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు.మృతురాలి తమ్మునికి ఉద్యోగం ఇప్పిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చి రూ.7లక్షల చెక్కును బాధితులకు అందజేశారు.అనంతరం పేర్కంపల్లి చేరుకున్న మనోహర్‌రెడ్డి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లను బలితీసుకున్న బస్సు ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి ఓదార్చారు.ముగ్గురు తనూష, సాయిప్రియ, నందినిలు బస్సు దుర్ఘటనలో మృత్యుఒడిలోకి వెళ్లారు. వారి మిగతా 2లో


బుద్దారం వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న గ్రామస్తులు

# రోడ్డు వేస్తేనే లేస్తాం

**గుంతలమయమైన తాండూరు- కోటపల్లి రోడ్డు రిపేర్లకు డిమాండ్**
**బుద్దారం వద్ద గ్రామస్తుల ధర్నా, రాస్తారోకో**

**పెద్దేముల్, నవంబరు 5, ప్రభాతవార్త:** తాండూరు– కోటపల్లి ప్రధాన రొడ్డు గుంతలమయమై నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. రొడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో ఎదో చోట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వర్షం పడితే చాలు రొడ్డుపై ఉన్న గుంతలలో నీళ్ళు నిలిచి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అంతేగాకుండా గాజీపూర్ వంతెన వద్ద బురదమయమై వాహనదారులకు మరింత ఇబ్బంది కరంగా మారుతోంది. బురదలో వాహనాలు స్కిడ్ అయి కిందపడుతున్నాయి. దీంతో నిత్యం నరకయాతన పడుతున్న పెద్దేముల్ మండలం మిగతా 2లో

# డబుల్‌బెడ్ రూమ్స్ .. ఎన్నో ట్రబుల్స్

**ఎక్కడి చెత్త అక్కడే..రోడ్డులోనే మురికినీరు నిల్వలు..**
**అంటువ్యాధులు ప్రబలుతున్నాయని లబ్ధిదారుల ఆందోళన**
**నివాసం ఉండాలంటే భయమేస్తోందని నిరసన**
**కొందరు డబుల్‌బెడ్‌రూమ్స్‌ను ఫామ్‌హౌస్‌లుగా చేస్తున్నారని ఫిర్యాదు**
**9 బ్లాక్‌లలో 1,944ప్లాట్లు కేవలం 350 కుటుంబాలు మాత్రమే నివాసం**


తూంకుంటలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఎక్కడి చెత్త అక్కడే పడి ఉన్న దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 5, ప్రభాతవార్త :** తూంకుంటలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్స్ వద్ద సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికేతరులుగ ఉన్న నగరవాసులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందుగా హడావిడిగా ఈ డబుల్‌బెడ్‌రూమ్స్‌ను కేటాయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ డబుల్‌బెడ్‌రూమ్స్ 9 బ్లాక్‌లుగా అపార్ట్‌మెంట్స్‌ను నిర్మించటం జరిగింది. ఒక బ్లాక్‌లో 216 ప్లాట్స్ చొప్పున 9బ్లాక్‌లలో 1,944ప్లాట్స్ (డబుల్‌బెడ్‌రూమ్స్) ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని సికింద్రాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గాల పేదలకు మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం, తూంకుంట (మున్సిపాల్టీ పరిధి) లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్స్‌ను లబ్దిదారులకు కేటాయించటం జరిగింది. అయితే 1,944ప్లాట్స్‌గా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్స్‌లలో కేవలం 300 నుంచి 350మంది కుటుంబాలు మాత్రమే ఇక్కడ నివాసాలు ఉంటున్నట్లు, వీరిలో కూడ కొన్ని కుటుంబాల వారు ఇక్కడ సౌకర్యాలు లేవన్న సాకుతో నగరం నుంచి ప్రతి శని,ఆదివారం రోజులలో వచ్చి ఉండి తిరిగి నగరానికి వెళ్లటం వీటిని వారు వీకెండ్ ఫామ్‌హౌజ్‌లుగా భావిస్తున్నట్లుగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ప్రతి బ్లాక్‌లో ఓ 30 కుటుంబాలు మాత్రం డబుల్‌బెడ్‌రూమ్స్‌లలో ఉంటున్నారని చెప్పవచ్చు. మిగతా డబుల్‌బెడ్‌రూమ్స్ ఖాళీగ ఉంటున్నట్లు స్థానికంగా ఉంటున్న వారి స్థితిగతులను బట్టి స్పష్టం అవుతుంది. తూంకుంటలోని డబుల్‌బెడ్‌రూమ్స్‌లలో ఉంటున్న లబ్దిదారులు కుటుంబాల వారు సమస్యల వలయంలో ఉంటూ జీవనం గడుపుతున్నారు. డబుల బెడ్‌రూమ్స్ ముందు గల రోడ్డుకు మురికినీరు నిల్వలు, డ్రైనేజీ మ్యానువల్స్ నిండి రోడ్డున పారుతూ మురికికూపంగ మారింది. డబుల్ బెడ్‌రూమ్స్‌కు ముందునే రోడ్డుకు పక్కనే ఎక్కడి చెత్త అక్కడే పడి ఉండటం పారిశుద్ధ్యం అమలు నీరుగారుతున్నట్లుగా ఉందని చెప్పవచ్చు. డబుల్ బెడ్‌రూమ్‌లలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ కూడ కొన్ని బ్లాక్‌లలో సరిగ్గా పనిచేయటం లేదని లబ్దిదారులు నివాసం ఉంటున్న మిగతా 2లో


శామీర్‌పేట మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడాపోటీల నిర్వాహణకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న నిర్వాహకులు

# నేటి నుంచి క్రీడా సంబురం

**శామీర్‌పేటలో 13 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు**
**గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాట్లు**

**శామీర్‌పేట, నవంబరు 5, ప్రభాతవార్త :** శామీర్‌పేటలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించటానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. బుధవారం శామీర్‌పేటలోని ఆ పాఠశాలలో క్రీడా పోటీల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లను నిర్వాహకులు పరిశీలించారు. ఈ నెల 6నుంచి 13వ తేదీ వరకు హైదరాబాద్ జిల్లాలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలుర పాఠశాల నుంచి అండర్-14, అండర్-17,అండర్-19 విభాగాల వారీగ పాల్గొనటానికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, టెన్నికైట్, చెస్ అండ్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ జిల్లా నుంచి 16పాఠశాలల నుంచి సుమారుగా 1200మంది మిగతా 2లో

# ఉల్లంఘన మినహాయింపేనా?

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ బస్సులపై చర్యలు తీసుకు నేందుకు వెనకంజ వేస్తున్నారు. చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆర్టీసీపై చర్యలు తీసుకోవాల్సిన తరుణం ఇది. చేవెళ్ల పరిసరాల్లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సంఘటన ఉమ్మడి జిల్లాలో ఇంతకుముందెన్నడూ జరుగులేదు. హృదయవిదారకమైన సంఘటనకు కంకర టిప్పర్ డ్రైవర్నే బాధ్యతున్ని చేస్తున్న అధికారులు ఆర్టీసీ అధికారుల తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు కూడా నిబంధనలను ఉల్లంఘించిందని చెప్పవచ్చు. బస్సు సీట్ల సంఖ్య 40 నుంచి 48 వరకే పరిమితం. కానీ 60 నుంచి 100 మంది ప్రయాణికులను తరలిస్తు న్నారు. ఇది మోటారు వాహన చట్టానికి పూర్తిగా విరుద్ధం. ఫేయిర్ పేయిడ్ టిక్కెట్ రాబడి కోసం సిబ్బందిపై అధికారులు ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా కెపాసిటీకి మించి ప్రయాణిలను తరలిస్తున్నారు. ఆర్టీసీ ప్రభుత్వరంగ సంస్థ కావడం వల్ల రవాణా, పోలీసుశాఖలు పట్టించుకోవడం లేదు. సంస్థ రాబడి తగ్గుతుందని దాడులు నిర్వహించటంలేదు. ఆర్టీసీ బస్సుల తనిఖీ చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక అందుబాటులో ఉన్న బస్సుల్నే ఆశ్రయిస్తున్నారు. ఒకటీ, అర మినహాయించి బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. మహాలక్ష్మీ పథకం కింద ఉచిత ప్రయాణం కూడా ఆర్టీసీకి లాభసాటిగా మారింది. ఈ టిక్కెట్ల డబ్బులు ప్రభుత్వం నుంచి వస్తాయన్న ధీమా కనిపిస్తోంది. కానీ రద్దీ ప్రాంతాలకు అదనపు సర్వీసులు వేయాలన్న ధ్యాస లేదని విమర్శలు వస్తున్నాయి. మరోవైపు కొంతమంది ఆర్టీసీ డ్రైవర్లు కూడా వేగంగా బస్సులు నడుపుతున్నారు. ఓవర్‌టేక్ చేసేటపుడూ నిబంధనలను పాటించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలకు సైడ్ ఇవ్వడం లేదని చెబుతున్నారు. కెపాసిటీకి మించి రవాణా చేయడం వల్ల పలుమార్లు ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి ఘాట్‌రోడ్డులో తరచూ బస్సులు ఫేయిల్ అవుతున్నాయి. కొంతమంది డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. ఇంకొందరు ప్రయాణికులతో పేచీలు పెట్టుకుంటున్నారు. ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలకు దారి తీస్తున్నారు. చేవెళ్ల ప్రమాదంలో 19 మంది ప్రాణాలకు బాధ్యులుగా ఎవరినీ చేసే అవకాశాలు కనిపించడం లేదు. రైలు, విమాన ప్రయాణాల్లో నిర్లక్ష్యం కనిపిస్తే సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారు. కానీ చేవెళ్ల ప్రమాదంలో బస్ డ్రైవర్, కండక్టర్‌లనే బాధ్యుల్ని చేసి చేతులు దులుపవచ్చని భావిస్తున్నారు. డ్రైవర్ కూడా ప్రమాదంలో మృతిచెందాడు. కండక్టర్‌కూ గాయాలైనాయి. అధికారులు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునే యత్నాలు చేస్తున్నారు. డిపోమేనేజరు మొదలుకుని రీజినల్ మేనేజరు వరకూ బాధ్యత వహించాలని మృతుల కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం బుధవారం బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేసింది. మరి కెపాసిటీకి మించి రవాణా చేయడంపై విచారణ తూతూమంత్రంగా జరుగుతోందని సమాచారం. ఇక రవాణాశాఖ పరిస్థితి కూడా మరీ దయనీయంగా ఉంది. అవినీతికి పాల్పడిన సమయంలో ఏసీబీకి పట్టుబడితే మినహాయించి వారిపై శాఖపరంగా చర్యలు తీసుకున్న దాఖలాలు చాలా తక్కువ. వికారాబాద్ జిల్లా ప్రధాన రహదారులపై నిత్యం 2 వేల వరకు వాహనాలు నడుస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. రవాణాశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సంఖ్య 22 మాత్రమే. ఆర్టీవో, ముగ్గురు ఎంవీఐలు, మరో ముగ్గురు ఏఎంవీఐలు, ఆరుగురు కానిస్టేబుళ్లు, 9 మంది హోంగార్డులు పనిచేస్తున్నారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి పరిధిలో కొడంగల్, తాండూరు, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలు ఉన్నాయి. ముగ్గురు ఎంవీఐలు విధుల్లో ఉన్నారు. ముగ్గురు ఏఎంవీఐలను ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు వినియోగిస్తున్నారు. జిల్లాలో ఓవర్‌లోడ్, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్‌లను పర్యవేక్షించాలి. అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్ల నిబంధనలు ఉల్లంఘించి రవాణా అవుతున్నాయి.



బస్సు ప్రమాదంలో మృతిచెందిన అఖిలరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

## బాధిత కుటుంబాలకు పెద్దన్నగా ఉంటా

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యులను పరామార్శించిన ఎమ్మెల్యే రూ.21 లక్షల చెక్కులను అందజేసి బాధితులకు ధైర్యం చెప్పారు.పోయిన ప్రాణాలను తీసుకురాలేం,,,,కానీ మీ కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ప్రభుత్వం పరంగా అన్నివిధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు.అయితే బస్సు ప్రమాదానికి కారణమైన ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు. ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని దోషులపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో బాధిత కుటుంబాల సభ్యులను తీసుకొని సిఎం రేవంత్‌రెడ్డిని కలిపించి ప్రభుత్వ పరంగా మరింత ఆదుకునే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే బుయ్యని మనోమర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెలేతో పాటు అడిషనల్ కలెక్టర్ సుధీర్, సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ఆర్‌టిసి ఆర్ఎం శ్రీలత, డిప్యూటీ ఆర్ఎం సరస్వతీ, రెవెన్యూ, ఆర్టీసి, పోలీస్ తదితరల శాకల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## నేటి నుంచి క్రీడా సంబురం

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు (క్రీడాకారులు) పాల్గొంటారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి వెల్ఫేర్ కార్యదర్శి బి.సైదులు, మేడ్చల్ జిల్లా డిఇఒ విజయకుమారి, బిసి జిల్లా అధికారి ఝాన్సీరాణితాకూర్, హైదరాబాద్ ఆర్‌సిఒ గౌతమ్‌కుమార్‌రెడ్డి, శామీర్‌పేట తహసీల్దార్ పి.సంయుక్త, మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, శామీంపేట సిఐ శ్రీనాథ్‌లు విచ్చేస్తున్నట్లు ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు. ఈ క్రీడోత్సవాలను నిర్వహించటానికి వివిధ విభాగాల్లో అన్ని సదుపాయాలు, ఏర్పాట్లను పిజికల్ డైరక్టర్ కె.వెంకట్‌రెడ్డి, సాయికుమార్, సాయిబాబు, పాఠశాల సిబ్బంది, తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

## రోడ్డు వేస్తేనే లేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బుద్దారం గ్రామస్థులు బుదవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు బాగు చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేదిలేదని భీష్మించుకు కూర్చున్నారు. పలుమార్లు సంబందిత అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుంతలు పడ్డ రోడ్డుపై కనీసం ప్యాచ్ వర్క్ అయిన చేయకపోవడం దారుణమని ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్‌అండ్ బి అధికారులు మొద్దు నిద్ర వీడి దెబ్బతిన్న రోడ్డను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాస్తారోకొ చేయడంతో పలు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ధర్నా స్థలికి చేరుకొని గ్రామస్థులను సముదాయించారు. దీంతో రాస్తారోకో విరమించడంతో యదావిదిగా రాకపోకలు కొనసాగాయి.

# డబుల్ రూమ్స్.. ఎన్నో ట్రబుల్స్

(మొదటి పేజీ తరువాయి)

వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైన ఉన్న నీటి ట్యాంకులు కూడ లీకేజీలు ఉండి డబుల్‌బెడ్‌రూమ్స్‌పైన ఉన్న పిల్లర్స్‌కూడ దెబ్బతింటున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. తూంకుంటలో ఉన్న విశ్వవిశ్వాని పక్కన గల కుంట పక్కనే కింది భాగంలో నీటి జాల ఉండే ప్రదేశంలోనే డబుల్‌బెడ్‌రూమ్స్ నిర్మించటం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, కుంట నిండి నీరు జాలగా కిందికి పారుతూ డబుల్‌బెడ్‌రూమ్స్‌లో కింద రోడ్లు ముంపు ప్రాంతంగా మారి అందులో ఉంటున్న వారు నరకయాతనకు రోజుల తరబడిగా నెలలుగా ఇబ్బందులు పడుతూ ఉన్నారు. కుంట నీటిని నాలా డైవర్షన్ చేస్తేనే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని పలువురు భావిస్తున్నారు. నాలా డైవర్షన్ చేస్తేనే నాలాలను పక్క నుంచి నిర్మిస్తేనే వాటి రోడ్డులో నీటి నిల్వలు అంటూ ఉండవని పలువురు భావిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హడావిడిగా ఎన్నికలకు ముందుగా నగరంలోని వారికి డబుల్‌బెడ్‌రూమ్స్ కేటాయించినప్పటికీ కేవలం 25శాతం కుటుంబాలు మాత్రమే ఇక్కడ ఉండటం జరుగుతుంది. కొన్ని కుటుంబాల వారు మాత్రం వివిధ పనులు, ఉద్యోగాలు నగరంలో చేసుకుంటూ తూంకుంటలోని డబుల్‌బెడ్‌రూమ్స్‌లో నివాసం ఉంటున్నారు. డబుల్‌బెడ్‌రూమ్స్ లభించిన లబ్ధిదారులు చాలా మంది కుటుంబాలు నగరంలో ఉంటూ ఉండటంతో ఎక్కువ శాతం డబుల్‌బెడ్‌రూమ్స్ ఖాళీగ ఉంటున్నాయి. నగరంలో ఉంటున్న వారికి తూంకుంటలో డబుల్‌బెడ్‌రూమ్స్ కేటాయించటంతోనే ఎక్కువ శాతం మంది ఇక్కడికి రావటం లేదని సౌకర్యాలు లేవన్న కుంటిసాకుతో రావటం లేదని కూడ తెలుస్తుంది. ఇక్కడ నివాసాలు ఉంటున్న వారు మాత్రం డబుల్‌బెడ్‌రూమ్స్ కేటాయింపు పొందిన లబ్ధిదారులు రావాలని సమస్యలు పరిష్కరించుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ డబుల్‌బెడ్‌రూమ్స్‌గ ఉన్న 9 బ్లాక్‌లలో నిర్వాహణ కోసం సమస్యలు పరిష్కరించుకోవటానికి కమిటీలు కూడ వేసుకున్నట్లు తెలిపారు. సమస్యలు ఉంటే పరిష్కరించుకోవటం, అధికారుల దృష్టికి తీసుకవెళ్లటం జరుగుతుందని అయినా సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు వాపోతున్నారు. ఎక్కువ శాతం డబుల్‌బెడ్‌రూమ్స్ ఖాళీగ ఉండటం వల్ల ఎవరు వస్తున్నారు..ఎవరు పోతున్నారు..ఎక్కడి వారు అనేది కూడ తెలియకుండ ఉందని, ఈ డబుల్‌బెడ్‌రూమ్స్‌లో చోరీలు కూడ జరుగుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఆరవ బ్లాక్‌లో ఓ బైక్ చోరీ కూడ ఉదయం పూటనే జరిగిందని, దొంగతనాలు, దోపిడీలు జరిగే పరిస్థితితులు ఉన్నాయని అంటున్నారు. డబుల్‌బెడ్‌రూమ్స్ కేటాయించినప్పటికీ లబ్దిదారులు ఇంత వరకు చాలా మంది రాలేదని, వచ్చిన వారు తాళాలు వేసుకుని వెళ్లటం జరిగిందని, కొందరు వారానికి ఒక సారి, రెండు సార్లు వచ్చి వెళుతున్నట్లు దీని వల్ల ఉన్న కుటుంబాల వారికి ఇబ్బందిగా మారిందని, అందరు ఉంటే సమస్యలు పరిష్కరించుకునే వారిమని పలువురు వాపోతున్నారు. ఈ డబుల్‌బెడ్‌రూమ్స్ తూంకుంట మున్సిపాల్టీ వారు పరిపాలన పరంగా అధికారులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాల్సి ఉందని రోడ్లు మురికినీరు నిల్వ,డ్రైనేజీ వ్యవస్థ అస్థవస్థం, రోడ్డు పక్కన చెత్తతో మురికికూపంగ మారినట్లు పలువురు వాపోతున్నారు. ఈ డబుల్‌బెడ్‌రూమ్స్ సమస్యలను, ఇబ్బందులను జిహెచ్ఎంసి అధికారులు, తూంకుంట మున్సిపల్ అధికారులు,సిబ్బంది సందర్శించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

**సమస్యలను పరిష్కరించండి..**

డబుల్‌బెడ్‌రూమ్స్ 6వ బ్లాక్ అధ్యక్షులు ఎండి అక్బర్, ఉపాధ్యక్షురాలు కళావతి, మరో బ్లాక్‌లో ఇక్కడే నివాసం ఉంటున్న ఆల్ ఇండియా డిజబుల్డ్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లపాతి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో డబుల్‌బెడ్‌రూమ్స్ అంత ముంపు ప్రాంతంగ మారినట్లు పదిహేను రోజుల నుంచి నెల వరకు రోడ్లలో నీటి నిల్వలతో ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ఈ డబల్‌బెడ్‌రూమ్స్ పక్కనే వెనకభాగాన ఉన్న కుంట భారీ వర్షాలతో నిండటం కుంట నిండి పారుతున్న ఆ నీరు డబల్‌బెడ్‌రూమ్స్‌లోపలి నుంచి వెళ్లటంతో రోడ్లు నీటి నిల్వ ఉండి ముంపు ప్రాంతంగ మారి ఇబ్బందులు పడినట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్స్ వద్ద నాలా నిర్మాణం పక్క నుంచి చేసి వర్షపు నీటిని,కుంట నీటి పారుకాన్ని డైవర్షన్ చేయాలని వారు కోరుతున్నారు. అదే విధంగా పారిశుద్ధ్యం అమలు చేయాలని మురికికూపం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజీ మ్యానువల్స్ నిండి రోడ్డున మురికి నీరు పారుతున్నట్లు,నీటి నిల్వలు ఉండి దుర్వాసన ఏర్పడుతుందని, రోడ్డు పక్కన వేసే చెత్తను తూంకుంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది తరలించే విధంగ చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థను మరమ్మతులు చేసి బాగుచేయాలని కోరారు. డబుల్‌బెడ్‌రూమ్స్ వద్ద దొంగతనాలు కూడ జరుగుతున్నాయని, కొన్ని బ్లాక్‌లలో సిసి కెమెరాలు ఉన్నా కూడ చోరీలు జరుగుతున్నట్లు తెలిపారు. పైన ట్యాంకులు లీకేజీలు ఉన్నట్లు వాటిని బాగు చేయాలన్నారు. రాజీవ్‌రహదారిన తూంకుంట దాటాక ఉన్న డబుల్‌బెడ్‌రూమ్స్ వారికి ఆర్టీసి బస్టాప్ ఏర్పాటు చేసుకోవటం జరిగిందని, అయితే రాజీవ్‌రహదారి నుంచి లోపలికి నడిచి రావాల్సి వస్తుందని కొంత వరకు ఇబ్బందిగా ఉందని అన్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి డబుల్‌బెడ్‌రూమ్స్ వద్ద ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.



డ్రైనేజీ నిర్వాహణ సరిగ్గా లేక మ్యానువల్‌నుంచి మురికి నీరు రోడ్డుపై పారుతున్న దృశ్యం



.డబుల్‌బెడ్స్ రూమ్స్‌కు వెనకాల గల కుంట నిండటంతో నీటి జాల ఏర్పడి డబుల్‌బెడ్‌రూమ్స్‌లో రోడ్డులోనే నీటినిల్వలు,మురికినీరు సైతం నిల్వలు,చెత్త కుప్పలు ఉన్న దృశ్యం



## అయ్యప్పస్వాముల కార్తీక వనభోజనాలు

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో బుధవారం అయ్యప్పస్వాములు కార్తీక వనభోజనాలు చేశారు. శివారెడ్డిగూడ శ్రీధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కొండాపూర్‌లోని వ్యవసాయక్షేత్రంలో ఉసిరిచెట్టు కింద బిక్ష చేశారు. బండారి గణేశ్‌గౌడ్, కె.సదానందారెడ్డి, బి.శివ స్వాముల సౌజన్యంతో సన్నిధానం స్వాములను ఆహ్వానించి వనభోజనాలు ఏర్పాటు చేశారు. ప్రతిసంవత్సరం అయ్యప్పస్వాములు కార్తీకమాసంలో వనబోజనాలు చేయడం జరుగుతుందని గురుస్వాములు పేర్కొన్నారు.

## అప్పులబాధతో కూలీ ఉరివేసుకొని ఆత్మహత్య

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త:** అప్పుల బాధ తాళలేక ఒకూలీ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చత్తీస్‌ఘడ్‌కు చెందిన ఆత్మారామ్‌వర్మ (27) బ్రతుకుదెరువు కోసం వచ్చి ఘట్‌కేసర్‌లోని డైరీఫార్మ్‌లో పనిచేస్తున్నాడు. పలువురి దగ్గర డబ్బులు తీసుకొని తిరిగి చెల్లించడంలో అతను ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పుల భారం ఎక్కువై మనస్థాపంతో బుధవారం డైరీఫార్మ్ పక్కన వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య మిలప్ప చక్రధరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మహత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## 10న వాలీబాల్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదీన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషులు/ మహిళల వాలీబాల్ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎర్రోళ్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరూర్‌నగర్‌లోని స్టేడియంలో సోమవారం ఉదయం 7 గంటలకు వాలీబాల్ ఎంపికలు జరుగుతాయని, ఇతర వివరాలకు బి.శ్రీధర్‌గౌడ్ సెల్ 9985946311, శ్రీరామ్ సెల్ 9849170756, భరత్‌గౌడ్ సెల్ 8247461381లకు సంప్రదించాలని ఆయన సూచించారు.



## వెంకటేశ్వరస్వామి రజతోత్సవ బ్రహ్మోత్సవాల పత్రిక ఆవిష్కణ

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో ఆత్మబోధపీఠాధిపతి శ్రీసదానందయో గీశ్వరులు బుధవారం చతుర్మాస్యమౌనదీక్ష విరమించారు. ఈసందర్భంగా మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి రజతోత్సవ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని సదానందయోగీశ్వరులతో కలిసి పావని జంగయ్యయాదవ్ ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమత్‌భగవద్గీత భక్త సమాజం, జుమ్మేరాత్‌బజార్, మొహిదిపట్నం, ముసాపేట్, మల్లాపూర్, రాయరావుపేట, దమ్మాయి గూడలోని ఆత్మభోదపీఠం శిష్యబృందాలు పాల్గొన్నాయి.



రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి

## ఘనంగా బుగ్గ జాతర ప్రారంభం

**-జాతరకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ**

**రంగారెడ్డి, నవంబరు 5 ప్రభాతవార్త :** మంచాల మండలం ఆరుట్లలో బుధవారం బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఘనంగా ప్రారంభమైంది.తెల్లవారుజామున నుండే భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి భక్తులతో కలిసి స్వామిని దర్శించుకున్నారు.15 రోజులు జరిగే ఈ జాతరకు ఏర్పాట్లను పరిశీలించారు. కొన్నిచోట్ల ఏర్పాట్లపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని అన్నారు. 20 లక్షల నిధులతో నిర్మించే వసతి గృహానికి శంకుస్థాపన చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఉచిత ప్రసాద కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగిలి ఉన్న పనులపై యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు.పూర్తిచేసిన పనులను పరిశీలించడానికి మూడు రోజుల్లో వస్తానని ఎమ్మెల్యే మాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పి.ఎ.సి.ఎస్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్,గురునాథ్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు,కార్యకర్తలు,మండల అభివృద్ధి అధికారి బాలశంకర్, దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాస్,ఆరుట్ల గ్రామ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు.

### ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**అత్తాపూర్ నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి పరిధిలోని హనుమాన్ దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరి కీర్తి శివరామ ప్రసాద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ 2002 సంవత్సరంలో పూర్వం నుంచి పురాతనమైనది ఆంజనేయ స్వామి ఇక్కడ విరజిల్లుతున్నారని చెప్పుకొచ్చారు. శిథిలావస్థలో ఉన్న గుడిని గ్రామ పెద్దలు ప్రజా పొదుపు సంఘం ప్రజలు కలిసి పునర్నించారు. రాజేంద్రనగర్ సర్కిల్ లోని మొట్టమొదటిగా అయ్యప్ప స్వామి గుడి ప్రతిష్టాపన ఈ ప్రాంతంలోనే జరిగిందని అందువలన ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు .

## కార్తీక పౌర్ణమి,గురు నానక్ జయంతి వేడుకల్లో కోట నీలిమ

**సంజీవరెడ్డి నగర్,5 ప్రభాతవార్త:**

అమీర్‌పేట డివిజన్‌లోని కనకదుర్గ,హన్‌మాన్,బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ,సాయిబాబా గురు ద్వారా ఆలయాల్లో పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కోట నీలిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి,గురు నానక్ జయంతిని పురస్కరించుకొని ఆయా అలయాలను సందర్శించి దీపారా ధన చేసిన తర్వాత నీలకంతుడికి పంచామృతాలతో అభిషేకం నిర్వ హించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి పరమ పవిత్రమైందన్నారు. ప్రజలందరి జీవితాల్లో సరి కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గురు ద్వారలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి సిక్కు మత వ్యవస్థాపకులు, న్యాయం, మతం, కరుణకు ప్రతీక అయిన ప్రథమ గురువు గురునానక్‌దేవ్‌జీ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్విన్ కాలనీలో శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం

**కూకట్‌పల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త :**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో శేరిలింగం పల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజ రై సభలో ప్రసంగించారు. క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వహికులకు శుభా కాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోశెట్టి గౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావ్‌కు కంటోన్మెంట్ బోర్డు మాజీ విపి. జెఎంఆర్ పరామర్శ

**కంటోన్మెంట్,నవంబర్ 5 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మె ల్యే హరిశ్ రావ్ తండ్రి ఇటీవల మృతి చెందిన సందర్భంగా బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, శ్యామ్ కుమార్, లోకనాథంలు కలిసి సత్య నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# క్షతగ్రాతులు కోలుకోవాలని పండ్లు పంపిణీ



బాధితులను పరామర్శిస్తున్న భీమ్ భరత్

**చేవెళ్ల, నవంబర్ 5, ప్రభాతవార్త :** చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని వారికి పండ్లు పంచుతూ ఆయా కుటుంబాలకు ఆభగవంతుడు మనోధైర్యాని ఇవ్వాలని కోరారు. బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య గారు, చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్, మొయినాబాద్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కేబుల్ రాజు, కరణ్, గణేష్, బిక్షపతి, నిరంజన్ గౌడ్, చిలుకూరు రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరామర్శల్లోనూ రాజకీయ విమర్శలా..**

బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి షార్ట్ టర్మ్ మెమొరీ లాస్ అయినట్లు ఉందని బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో 20 మంది చనిపోయి పడి ఉంటే.. ఏడుస్తున్న కుటుంబ సభ్యులు ముందు ఎవరైనా రాజకీయాలు మాట్లాడతారా అని ప్రశ్నించారు.బాధిత కుటుంబాల ఎదుట బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు రోడ్డులు మరమ్మతులు చేయలేదని మాట్లాడడం కొండా విశ్వేశ్వర్ రెడ్డి అవివేకానికి నిదర్శనం అన్నారు.



నీట మునిగిన పంటలను చూపిస్తున్న రైతులు

# అకాల వర్షాలకు పంటలు ఆగం

**కేశంపేట నవంబర్ 5 ప్రభాతవార్త :** ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షంతో రైతులకు తీరని నష్టాన్ని కలిగించాయని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సంస్కృతిక విభాగం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతులు పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గుర్తించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తే రైతులకు కొంతవరకు మేలు జరిగేదని పేర్కొన్నారు. ఇప్పటికే రైతుబంధు ఇవ్వాల్సింది ఇవ్వకపోవడంతో పెట్టుబడి సాయం కింద అప్పులు తెచ్చి రైతులు పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఈ అకాల వర్షాలకు రైతులు మరింత నష్టపోయిన అప్పుల బాధలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE II Addl DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
O.S.No. 384 of 2025

**Between:**
Smt.Madhavaram Nirmala, Rep by their GPA Holder, Madhavaram Rakesh & others ...Plaintiffs

And

M/s RVS Varahi Enterprises Pvt. Ltd. Rep. by Director

To,
SM/s RVS Varahi Enterprises Pvt. Ltd. Rep. by Director Sri Rambha Ravi Varma, S/o Rambha Suresh, R/o H.No.2-99/3/1 Sy.No.126 Mathuguda (v), Thattiannaram Peddaampet Mandal, R.R.Dist ..Defendant

Take notice that the plaintiffs herein have filed the above suit for recovery of Arrears and Rents and Mean/sts and damages. The above suit is posted on 20-11-2025 and including I.A. If any person/s having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

**SCHEDULE PROPERTY** : All that the property (Godowns) at Door No.2-99/3/1 in Sy.No.126 having plinth area of 2100 Sq.feet situated at Mathuguda ( v), Thattiannaram, Pedda Amberpet (M), R. R District , is bounded by: North:Road, South Agricultural land in Sy.No.126 belongs to Settlor, East: Neighbours Agricultural Land West : 40' Wide Road

// BY ORDER OF THE COURT //
D. SRINIVAS RAO,
D.DIXIT RAO
Advocates,
17-1-391/T/235, Saraswathi Nagar, Saidabad, Hyderabad.

# దేవాలయాల్లో కార్తీక శోభ


కీసరగుట్టలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు




కీసరగుట్టలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు


ధ్వజస్థంభం వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న ఎమ్మెల్యే దంపతులు


సుదర్శన సహిత అయుష్ హోమం చేస్తున్న ఆలయ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్


పోచమ్మ ఆలయ ఆర్చిని ప్రారంభిస్తున్న శ్రీ సాయిదత్త పీఠాధిపతులు శ్రీ రమానంద ప్రభూజీ


కడ్తాల్‌లో అన్నదానం


భక్తులతో నిండిపోయిన మేడ్చల్ రామలింగేశ్వర స్వామి ఆలయం



కీసరగుట్టను సందర్శిస్తున్న రాచకొండ సిపి సుధీర్‌బాబు


నందివనపర్తిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి

### కీసరగుట్టలో ...

**కీసర, నవంబరు5, ప్రభాతవార్తః** తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో స్వామివారికి నానావిధ పుష్పార్చన, జ్వాలాతోరణం, మహాలింగ దీపోత్సవం తదితర పూజలు జరిగాయి. కార్తీక పౌర్ణమి సెలవుదినం కావడంతో స్వామివారి దర్శనానికి ఉదయం 4 గంటల నుండే బారులు తీరారు. దీంతో క్యూలైన్లలో రద్దీ ఏర్పడింది. కార్తీక మాసం రోజు స్వామివారికి అభిషేకాలకు ప్రాధాన్యం ఇచ్చిన భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారికి అభిషేకాలు చేసుకున్నారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో శివలింగాల వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ చైర్మన్ తటాకం నారాయణశర్మ, ఈఓ కట్లా సుధాకర్‌రెడ్డిలు భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు మెంబర్లు నల్ల మధుసూధన్‌రెడ్డి ,రెడ్డబోయినప్రవీణ్‌కుమా ర్, క్రిష్ణారెడ్డి, రాజు ,ముత్యాలు, దుర్గా ప్రసాద్‌గౌడ్, అమరేందర్, కుమార్. రాజిరెడ్డి ,అనిత ,శంకరయ్య ,సాయిలు, ప్రభాకర్‌గౌడ్, సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉదయమే స్వామివారి గర్భాలయంలో అభిషేకాలు చేశారు .అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.

### కీసర సత్యన్నారాయణ స్వామి ఆలయంలో ...

**కీసర, నవంబరు5, ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలోని శ్రీ రమా సత్యనారాయణ స్వామి, షిర్డి సాయి, పోచమ్మ, శ్రీభవానీ శంకర స్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా సుదర్శన సహిత ఆయుష్ హోమం నిర్వహించారు. శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణం, సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిగాయి. ఆలయంలో సాయంత్రం జ్వాలా తోరణం, స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సాయిదత్త పీఠాధిపతులు (సాయిధామం) శ్రీశ్రీశ్రీ స్వామి శ్రీ రమానంద ప్రభూజీ, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్, ఆర్చి నిర్మాణ దాత కొండయ్య యాదవ్ కలిసి శ్రీ పోచమ్మ దేవస్థానం ముఖద్వారం ప్రారంభించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కౌకుట్ల అనంతరెడ్డి, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి, దేవస్థాన కమిటీ ముఖ్య సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట రత్నం, అధ్యక్షులు హరగోపాల్, శ్రీనివాసనగర్ కాలనీ అధ్యక్షులు సడల అశోక్ ,నాయకులు నిరంజన్ బాబు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి ,రంగారావు, ఉమాశంకర్, వాడపల్లి శ్రీనివాస్, పవన్, మురళి, కుమార్ చారి, రెడ్యానాయక్ ,నాగరాజు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కీసరగుట్టలో సిపి భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**కీసర, నవంబరు 5, ప్రభాతవార్త:** కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం రాచకొండ సీపీ జి. సుధీర్‌బాబు కీసరగుట్టను సందర్శించారు. కార్తీకమాసం కావడంతో కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వరస్వామి దేవస్థానానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈనేపథ్యంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సిపి కీసరగుట్టపై పర్యటించారు. ఆలయ ప్రధాన ప్రాంగణం, పార్కింగ్, అడవి మార్గాలు, గోపురం చుట్టుపక్కల ప్రాంతాలను ఆయన సమగ్రంగా పరిశీలించి బందోబస్తు వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా దర్శనం చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సూచించారు. సిసి కెమెరాల పనితీరు, డ్రోన్ పర్యవేక్షణ, క్యూలైన్ నిర్వహణ, మహిళా భద్రత, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ లైన్ల ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. కార్తీకంలో భక్తులు అధికంగా వస్తుండటంతో అదనపు పోలీసు బలగాలు, శిక్షణ పొందిన సిబ్బంది, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లను కూడా మోహరించినట్లు అధికారులకు తెలిపారు. భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా పర్వదినాన్ని జరుపుకునేలా పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని సిపి పేర్కొన్నారు. భక్తుల సహకారంతో వాహనాల క్రమబద్ధంగా పార్క్ చేయాలని, అనుమతిలేని ప్రాంతాల్లో వాహనాలను నిలిపివేయరాదని సూచించారు. ప్రత్యేక వైద్య బృందాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాలు సజావుగా కొనసాగాలని సిపి సుధీర్‌బాబు తెలిపారు. కుశాయిగూడ ఎసిపి వై. వెంకట్‌రెడ్డి, కీసర ఇన్‌స్పెక్టర్ ఎ. అంజనేయులు తదితరులు సిపి వెంట ఉన్నారు.

### ఆమనగల్లులో శివాలయాలు భక్తులతో కిటకిట

**ఆమనగల్లు, నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఆలయాలలో శివలింగాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన భక్తులు దీపారాధన చేశారు. తెల్లవారుజాము నుండే భక్తులు శైవ క్షేత్రాలకు తరలివెళ్లి శివలింగాల దర్శనం చేసుకున్నారు. పట్టణంలోని పురాతన శివాలయం మార్కండేయ దేవాలయం, అంగడి బజార్ హనుమాన్ దేవాలయం, అయ్యప్ప కొండపైగల అంబా భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయం, మాడుగుల రోడ్డులోని అంతిరి కొండ హనుమాన్ దేవాలయంతోపాటు మంగళపల్లి రామలింగేశ్వర దేవాలయం, అయ్య సాగరం అటవీ క్షేత్రం శివాలయంతోపాటు వివిధ గ్రామాలలోని శివాలయాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగతో భక్తులు నిర్వహించారు. భక్తుల రాక పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. అమంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు పురాతన శివాలయంలో ఆలయ పూజారులు చెరుకు శివకుమార్ అక్షయ్ కుమార్ పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిపించారు. ఆలయంలో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఆకాశ దీపారాధన నిర్వహించారు. దీపారాధన తిలకించేందుకు సమీప భక్తులతో పాటు సుదూర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పురాతన శివాలయానికి తరలివచ్చారు. భక్తుల శివనామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కాగా ఆయా దేవాలయాలలో జరిగిన వేడుకల్లో నిర్వాహకులు ఎంగలి బాలకృష్ణ, రేగట్టి శ్రీనివాసులు, దుడ్డు ఆంజనేయులు, రామకృష్ణ శర్మ, తో పాటు భక్తులు కండే సుమన్, నాగిళ్ల జగన్, గుర్రం రవి, దంతాల మల్లేష్, సామల కిషోర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లులో.. శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

## అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం

### డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

**కడ్తాల్, నవంబరు 5, ప్రభాతవార్త :** అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం అని ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూమి మీద జీవించే ప్రతి మానవుడు దైవానుగ్రహం కోసం పరితపించాలని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కడ్తాల్ పట్టణ శివాలయ ఆవరణలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆవరణ అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది.. డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్, కడ్తాల సింగల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్య అన్న ప్రసాద (భిక్ష) కార్యక్రమాన్ని స్వాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ నవంబర్ 5 నుంచి ప్రారంభమైన నిత్య అన్న ప్రసాద (భిక్ష )కార్యక్రమం 60 రోజులపాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు గంప లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అన్నారు. ప్రతిరోజు వివిధ మాల ధారణ స్వాముల కోసం బిక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిరణ్, నవీన్ వారి కుటుంబ సభ్యులు, గురు స్వాములు భీముడు విజయ్, సైదులు, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో ఆలయాలు కిటకిట

**మేడ్చల్, నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి వేడుకలతో మేడ్చల్ భక్తి కాంతులతో మెరిసిపోయింది. తెల్లవారుజామున నుంచే ఆలయాలు, గృహాలు, వీధులన్నీ పవిత్రతతో నిండిపోయాయి. శివకేశవుల అనుగ్రహం కోసం భక్తులు పుణ్యస్నానాలు చేసి, దీపారాధనలు, వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం ఓం నమఃశ్శివాయ నినాదాలతో మార్మోగింది. సాయంత్రం వేలాది దీపాలు వెలిగించడంతో ఆలయం ప్రకాశవంతంగా మారింది.

కెఎల్‌ఆర్ వెంచర్‌లోని రెండు శివాలయాల్లో కూడా కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక భక్తులు ఉదయం నుంచే ఆలయాలను శుభ్రపరచి, నైవేద్యాలు సమర్పించి, దీపాలు వెలిగించారు. పిల్లలు, మహిళలు, పెద్దలు అందరూ కలిసి శివనామస్మరణలో పాల్గొని భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపేట రావల్‌కోల్, సోమారం, డబిల్‌పూర్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గుండ్లపోచంపల్లి, మునిరాబాద్, గౌడవెల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో రాత్రి ఆలయ ప్రాంగణంలో వెలిగిన దీపాలు ఆ ప్రాంతాన్ని అపూర్వమైన శాంతి కాంతులతో నింపాయి.

పట్టణంలోని గృహాల్లో కూడా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇండ్లల్లో ఉదయం పుణ్యస్నానం అనంతరం తులసి కోట వద్ద 365 వత్తులతో ఆవు నెయ్యి దీపం వెలిగించారు. సాయంత్రం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, పేదవారికి బట్టలు, ధాన్యం, ఉసిరికాయలు దానం చేశారు. సాయంత్రం శివాలయంలో జరిగిన జ్వాలాతోరణం కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శివనామ స్మరణ చేస్తూ జ్వాల కిందుగా నడిచిన భక్తుల దృశ్యం అద్భుతంగా కనిపించింది. అనంతరం మహిళలు చిన్న అరటి దొప్పలలో దీపాలు పెట్టి చెరువులో వదిలారు. రాత్రి మేడ్చల్ మొత్తం వెలుగులతో మునిగిపోయింది. భక్తి, ఆధ్యాత్మికత, ఆనందం మేళవించిన ఈ వేడుక మేడ్చల్ ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.

### ఘనంగా లక్ష దీపార్చన

**మేడ్చల్, నవంబరు 5, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ ఆలయం, సాయిబాబా ఆలయాల్లో లక్ష దీపార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుండే భక్తులు దీపాలను వివిధ రూపాల్లో అలంకరించి ఏర్పాటు చేశారు. రాత్రి చీకటి పడిన తర్వాత భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో దీపాలను వెలిగించారు. దీంతో ఆలయ ప్రాంగణాలు దీప కాంతులతో కార్తీక శోభతో వెలుగొందాయి. అదే విధంగా అత్వెల్లిలోని శివాలయం, గుండ్లపోచంపల్లిలో లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కూడ భక్తులు దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### కొండారెడ్డిపల్లిలో...

**కేశంపేట, నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీక మాసం సందర్భంగా గ్రామాలలోని దేవాలయాలు కన్నుల పండుగ కాంతివంతంగా మెరుస్తున్నాయి. కేశంపేట కొండారెడ్డిపల్లి గ్రామం బుధవారం వేకువ జామున కార్తీక మాసంలో భక్తి పరవశంతో నిండిపోయింది. రామనామ స్మరణతో ప్రతీ వీధి మార్మోగిపోతోంది. హరే రామ హరే కృష్ణా అంటూ భక్తులు గానమాలలతో భక్తి వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. గ్రామం నలుమూలలలో వెలుగులు, భజనలు, సంకీర్తనలతో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది. ఈ పవిత్ర కార్తీక మాసంలో కొండారెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న హరే రామ హరే కృష్ణ పారాయణం నేటికీ 15వ రోజుకు చేరుకుంది. ప్రతి ఉదయం వేకువచ్చామున భక్తులు చన్నీటి స్నానాన్ని ఆచరించి హరే రామ హరే కృష్ణ , నామస్మరణ చేస్తూ గ్రామంలోని పుర వీధుల గుండా పాటలు పాడుకుంటూ భోజనాలు చేస్తూ దేవాలయానికి చేరుకుంటున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం వారి దినచర్యగా మారింది. గ్రామంలోని చిన్న పెద్ద అను తేడా లేకుండా మహిళలు, యువకులు అందరూ ఒకే భావంతో భక్తి పారాయణంలో పాల్గొంటున్నారు. భక్తులు ప్రత్యేకమైన వస్త్రధారణలో, శుభ్రతతో, నియమ నిష్ఠలతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని హరినామ సంకీర్తనలకు చప్పట్లు కొడుతున్నారు. ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గ్రామంలో ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక చింతన వాతావరణం కనిపిస్తుంది. కార్తీక మాసం పురస్కరించుకొని గ్రామంలో మొత్తం దీపకాంతులతో ప్రకాశించి ఆధ్యాత్మిక తేజస్సుతో ముస్తాబయింది. కొండారెడ్డిపల్లి నిజమైన భక్తి క్షేత్రంగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవాసంలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు అయ్యారు.

### నందివనపర్తిలో..

**యాచారం, నవంబరు 5, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన చేశారు. నంది వనపర్తి గ్రామంలోని సిద్ధేశ్వరాలయం, ఓంకారేశ్వరాలయం, నందీశ్వరాలయాలలో బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నిరుపేదలకు తినుబండారాలు పళ్ళు అందజేశారు. యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పళ్ళు లను పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి, ముచర్ల వెంకటరమణ, యామజల అంజయ్య, బర్ల మల్లేష్, ముచర్ల యాదగిరి, పెరమండ్ల రమేష్, పంది సుధాకర్, బండి అలెగ్జాండర్, తెలుగమ్మల రవి, ప్రశాంత్ కుమార్ ,నూక మహేందర్, సామ బాలరాజు, జెనిగే వెంకటేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శామీర్‌పేటలో సత్యనారాయణ వ్రతాల కోలాహలం

**శామీర్‌పేట, నవంబరు 5, ప్రభాతవార్త :** కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకుని వివిధ ఆలయాలలో సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు శ్రీసత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొని పూజలు నిర్వహించటంతో పాటు ఆలయాల్లో దీపాలంకరణలు చేసి, జ్వాలాతోరణం వెలిగించి దాటటం, ఆ తరువాత భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకుని శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీశివాలయాలు, శ్రీవిష్ణు, శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి, శ్రీరామాలయాలు వివిధ ఆలయాలు అన్ని కూడ భక్తులతో నిండి ఉన్నాయి. ఆలయాల్లో దీపాలకరణలతో అన్ని కూడ భక్తులతో కిటకిటలాడాయి. అయితే కార్తీక పౌర్ణమి సందర్భంగా అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో భక్తులు సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి ఆ పూజల్లో పలువురు దంపతులు, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగ రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు పూజలు నిర్వహించారు. శామీర్‌పేటలోని శివాలయంలోనూ భక్తులు సామూహిక సత్యనారాయణస్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లక్ష్మాపూర్ గ్రామంలోని శివాలయంలో భక్తులు దీపాలంకరణలు చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగ ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు, శివాలయంలోనూ భక్తులు దీపాలంకరణలతో పాటు జ్వాలాతోరణంను వెలిగించి దాని కింద నుంచి భక్తులు దాటారు. తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలోనూ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని దీపాలంకరణలు, దీపాలతో జ్యోతిర్లింగార్చన నిర్వహించి జ్వాలాతోరణంను వెలిగించి దాటారు. ఆ తరువాత జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు. మహాశివున్ని భక్తులు దర్శించుకుని పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అన్ని ఆలయాలు దీపాలంకరణలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో భక్తి శ్రద్దలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శ్రీస్వామివార్లను, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.


ఎన్ఎఫ్‌సీనగర్‌లో శివలింగానికి అభిషేకం చేస్తున్న మాజీ కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి



శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

### భక్తిశ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

ఘట్‌కేసర్, నవంబర్ 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో బుధవారం కార్తీకపౌర్ణమి వేడుకలు భక్తి, శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు శివాలయాలకు వెళ్లి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం దీపాలు వెలిగించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయం, లింగాలకుంట స్వయంభూశ్రీనాగలింగేశ్వరస్వామి, శృంగేరీపీఠం హరిహరభవాని క్షేత్రం, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీకళ్యాణ కామేశ్వరీ ఉమారామలింగేశ్వరస్వామి, శ్రీవిశ్వేశ్వరగిరి క్షేత్రం, ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవస్థానం, ఎదులాబాద్, కొండాపూర్‌లోని శివాలయాలు తదితర చోట్ల భక్తులు శివలింగానికి పాలు, పెరుగు, నెయ్యి, విభూతి, తేనె, పూలు, నీటితో అభిషేకం చేశారు. పలువురు తమ ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామివ్రతం, కేదారగౌరీ నోములను నిర్వహించారు. ఎదులాబాద్‌లో భ్రమరాంబికామల్లికార్జునస్వామి దేవాలయ ఆవరణలో కార్తీక పౌర్ణవమి సందర్భంగా మాజీ ఎంపిటిసి గట్టగల్ల రవి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. శివారెడ్డిగూడలోని శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ భ్రమరాంబమల్లికార్జునస్వామి దేవాలయ ధ్వజస్తంభంపై సాయంత్రం కార్తీకదీపం వెలిగించారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా పలువురు కీసరగుట్టలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని శివలింగాలకు పంచామృతాభిషేకం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీరామకళ్యాణకామేశ్వరీ దేవస్థానంలోని శ్రీఉమారామలింగేశ్వరస్వామికి కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు సామూహిక అభిషేకాలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి దంపతులు పంచామృతంతో అభిషేకం చేశారు. కార్తీకమాసంలో శివదర్శనం చేసుకోవడంతో పుణ్యఫలితాలు కల్గుతాయని శైవక్షేత్రాలలో భక్తుల సందడి నెలకొందని అర్చకులు పేర్కొన్నారు. 365 వత్తుల దీపాలు వెలిగించడం ద్వారా పాపాలు తొలగిపోయి పరమశివుని ఆశీస్సులు లభిస్తాయన్నారు.

## ఘనంగా రాతి ధ్వజస్థంభాల, విగ్రహాల ప్రతిష్ఠాపన

**ఘట్‌కేసర్, నవంబరు 5, ప్రభాతవార్త :** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని రామాలయంలో బుధవారం ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. పురాతన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీఆంజనేయస్వామి పునఃప్రతిష్ఠ, సుదర్శన శిఖర ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య, భక్తుల జైశ్రీరామ్ నినాదాలతో అంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపన పూజలు ఘనంగా జరిగాయి. న్యాయవాది యావపురం శ్రీనాథ రావు, తుదిగని రాజలింగంల ఆధ్వర్యంలో ఆలయానికి ఎత్తైన రాతి ధ్వజ స్తంభాలకు ప్రత్యేక పూజలు చేసి క్రేన్ సాయంతో ప్రతిష్ఠించారు. నవగ్రహాలను వెంకట్‌రెడ్డి, చేదెళ్ల రాములు, గ్రామస్తులు, దాతల సహకారంతో ప్రతిష్ఠాపన చేశారు. కంచి పీఠాధిపతులు విజయేంద్ర సరస్వతీ ఉపదేశాయులు చండీ, ఈశ్వర ఉపాసకులు బ్రహ్మ శ్రీ మోత్కూరి వాసుదేవశర్మ బృందంతో యాజ్ఞిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ఠామూర్తుల యంత్రస్థాపన, ప్రతి ష్ఠాపన అనంతరం పూర్ణాహుతి గావించారు. గురువారం ఉదయం 11 గంటలకు సీతారామచంద్రస్వామి, శివపార్వతుల కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఆలయ వంశపారం పర్య ధర్మకర్తలు తిరువడందం పోరెత్తి శేషాచార్యుల పర్యవేక్షణలో పూజలు చేస్తున్నారు. ఆలయ ఈఓ రమాదేవి, కీసరగుట్ట డైరక్టర్ సామ అమరేందర్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, నాయకులు కాలేరు రామోజీ, ఎర్రోళ్ల మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని ఈఓ రమాదేవి తెలిపారు.


ధ్వజారోహణ ప్రతిష్టపూజలు చేస్తున్న దృశ్యం


రత్నాలయంలో వ్రతాలు, పూజల దృశ్యం


శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు పూజలు నిర్వహిస్తున్న భక్తులు


మేడ్చల్ లో కార్తీక మాసం పూజలో పాల్గొన్న భక్తులు